పరిశుభ్రతతోనే ఆరోగ్యం

- ప్రజలకు అవగాహన కల్పించాలి
- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి టౌన్,జూలై 26: గ్రామాల్లో పరిశుభ్రత, దోమల నివారణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శుక్రవారం డ్రై డే సందర్భంగా రేవల్లి, గోపాల్‌పేట మండలాల్లో పర్యటించి పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. రేవల్లి మండలంలోని పాత తండా, తల్పనూర్, నాగాపూర్, బండ్రాయి పాకుల గ్రామాల్లో ఆయన డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మురుగు కాల్వల పూడిక ఎప్పటికప్పుడు తీస్తూ మురుగు సజావుగా సాగేలా చూసుకోవాలన్నారు. మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకొని రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. అనంతరం గ్రామ పంచాయతీలో ఉన్న రిజిస్ట్రర్లను తనిఖీ చేశారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా గోపాల్‌పేట జెడ్పీ హైస్కూల్ మొక్కలు నాటి, కస్తుర్బా స్కూల్‌ను సందర్శించారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో రెవెన్యూ కలెక్టర్ నగేశ్, కలెక్టరేట్ అధికారులు, రేవల్లి మండల ప్రత్యేక అధికారి సుధీర్‌రెడ్డి, ఎంపీడీవో శంకర్‌నాయక్ తదితరులు ఉన్నారు.

పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

పారిశుధ్య పనులు చేపట్టాలి..

గోపాల్‌పేట్, జూలై 26: గ్రామాల్లో పరిశుభ్రత, దోమల నివారణపై విస్తృత అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శుక్రవారం ప్రైడే డ్రైడే సందర్భంగా గోపాల్‌పేట్, రేవల్లి మండలాల్లో పర్యటించి ఆయా గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. రేవల్లి మండలంలోని పాతతండా, తల్పునూర్, నాగపూర్, బండరాయిపాకుల గ్రామాల్లో డ్రైడే కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం గోపాల్‌పేట్ మండలంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు.

పరిశుభ్రత అవసరం..

అయిజ, జూలై 26 : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ దేవన్న ప్రజలకు సూచించారు. శుక్రవారం డ్రై డే సందర్భంగా నీటి తొట్లలో నిల్వ చేసిన నీటిని పారబోయించారు. ఇండ్లలో నీటిని ఎక్కువ రోజులు నిల్వ లేకుండా చూడాలని, దోమలు చేరే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ సత్యబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రంగన్న తదితరులు పాల్గొన్నారు.

శుభ్రంగా ఉంచుకోవాలి..

ధరూర్, జూలై 26 : ప్రస్తుతం ముసురు వర్షాలు కురుస్తున్నాయని అందుకని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ర్యాలంపాడులో శుక్రవారం పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభకు హాజరై మాట్లాడారు.

అమరచింత మండలంలో..

అమరచింత, జూలై 26 : ప్రజలు తమ ఇంటి పరిసరాలను ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉంచుకొని అంటువ్యాధుల నివారణకు సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, కమిషనర్ నూరున్ నజిప్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని 5వ వార్డులో డ్రై డే నిర్వహించారు. మున్సిపల్ సిబ్బందితో డ్రైనేజీలు, గుంతల్లో నిల్వ నీరు తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

డ్రైడేను విజయవంతం చేయాలి

పెబ్బేరు, జూలై 26 : ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రైడేను విజయవంతం చేయాలని జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి, శ్రీరంగాపురం మండల ప్రత్యేకాధికారి నుషిత కోరారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆమె అన్ని శాఖల సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ప్రతి నెలా 1, 11, 21 తేదీల్లో విధిగా నీటిట్యాంకులు శుభ్రపర్చాలని చెప్పారు. అలాగే, వనమహోత్సవం కార్యక్రమంలో ఇచ్చిన లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్ర, ఎంపీవో రాజుతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రత ముఖ్యం..

ఎర్రవల్లి చౌరస్తా, జూలై 26 : పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో అజర్‌మొహినుద్దీన్ తెలిపారు. ఎర్రవల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన డ్రై డే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో కార్యదర్శి రంగన్న, ఏఎన్ఎం పరిమళ, సుజాత, సుగుణ ఉన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి

చిన్నంబావి, జూలై 26 : వానకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలని డివిజనల్ పంచాయతీ అధికారి రఘునాథ్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని పెద్దదగడ, చిన్నమారుర్ గ్రామాలలో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమణారావు, మండల పంచాయతీ అధికారి రామస్వామి, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి..

ఆత్మకూరు, జూలై 26: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలో 8వ వార్డులో డ్రై డేను నిర్వహించారు. డ్రై డే కార్యక్రమంలో జిల్లా అడ్మినిస్ట్రేషన్ అధికారి సాయినాథ్‌రెడ్డి, జిల్లా ప్రోగ్రామింగ్ అధికారి వంశీ హాజరయ్యారు. కమిషనర్ నాగరాజు నేతృత్వంలో వార్డు మొత్తంగా పర్యటించిన అధికారులు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్,జూలై 26: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి చంద్రశేఖర్ అన్నారు. ప్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా మండలంలోని కేతేపల్లి గ్రామంలో జ్వరపీడితుల సర్వే కార్యక్రమాన్ని చేపట్టారు.గ్రామంలో ఇంటింటికీ తిరిగి పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ హరి నాథ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పరశురాం పాల్గొన్నారు.

అయిజ : నీటి తొట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ దేవన్న

అమరచింత 5వ వార్డులో చేపట్టిన డ్రై డేను పర్యవేక్షిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ

కేతేపల్లిలో నిల్వ నీటిని పారబోయిస్తున్న డాక్టర్ చంద్రశేఖర్

లక్ష్యం మేరకు రుణాలు అందించాలి

- గద్వాల కలెక్టర్ సంతోష్

మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

గద్వాల, జూలై 26 : మహిళా శక్తి పథకం కింద మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు లక్ష్యం మేరకు రుణాలు అందించాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. కలెక్టరేట్‌లో జిల్లా, మండల మహిళా సమాఖ్య సభ్యుల, సంబంధిత సంక్షేమ శాఖల అధికారులు, బ్యాంకర్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో చిన్న చిన్న వ్యాపారాలు నిర్వహించుకునేందుకు 6,675 యూనిట్లకు రూ.54.04కోట్ల రుణాలు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. ప్రధానంగా స్కూల్ యూనిఫాంలు కుట్టడం, మీ సేవ కేంద్రాలు, మహిళా శక్తి క్యాంటీన్లు, ఈవెంట్ మేనేజ్ మెంట్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, వ్యవసాయ రంగంలో కస్టమర్ హెయిర్ సెంటర్ ద్వారా ట్రాక్టర్‌తోపాటు వ్యవసాయ ఇతర ఉపకరణాలు రైతులకు అద్దెకు ఇవ్వడం వంటి యూనిట్లను గ్రౌండ్ చేయాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహించి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ లక్ష్యాలను సాధించేందుకు ఏపీఎంలు, డీపీఎంలు, పూర్తి బాధ్యతలో క్షేత్రస్థాయిలో పని చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు, డీఆర్డీవో నర్సింగ్ రావు, ఎల్‌డీఎం అయ్యపురెడ్డి, అదనపు డీఆర్డీవో నర్సింహులు, జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు, విలాస్ రావు, రామ్మూర్తి, వివిధ శాఖల అధికారులు, బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి

- ఎస్పీ శ్రీనివాసరావు
- జిల్లాలోని పలు పోలీస్‌స్టేషన్ల ఆకస్మిక తనిఖీ

జిల్లా పోలీసు కార్యాలయంలో మొక్క నాటి నీళ్లు పోస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు

వడ్డేపల్లి, జూలై 26 : బాధితుల ఫిర్యాదులకు తక్షణమే స్పందించాలని ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. శాంతినగర్‌లోని సర్కిల్ కార్యాలయాన్ని, పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి సూచనలు చేశారు. నేర ప్రవృత్తి గలవారిపై నిఘా ఉంచాలన్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్ పరిసరాలు, సీసీ కెమెరాలు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. కార్యక్రమంలో సీఐ టాటా బాబు, ఎస్సై సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

మానవపాడు, జూలై 26 : నేరాలకు పాల్పడే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశించారు. శుక్రవారం మానవపాడు పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు.

మొక్కలతోనే భావితరాలకు భవిష్యత్

గద్వాల అర్బన్, జూలై 26 : పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, తద్వారనే భావితరాలకు మంచి భవిష్యత్ అందించగలమని ఎస్పీ తోట శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. జిల్లా పోలీస్ కార్యాల యం ఆవరణలో ఎస్పీ, ఏఎస్పీ, డీఎస్పీ, పోలీస్ అధికారులతో కలిసి శుక్రవారం వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏఎస్పీ గు ణశేఖర్, డీఎస్పీ సత్యనారాయణ, కార్యాలయ ఏవో సతీశ్ కుమార్, ఎస్సైలు శ్రీనివాస్, పర్వతాలు, రజిత, రజిత, విజయ్ భాస్కర్, చంద్రకాంత్ తదితరులు ఉన్నారు.

ఇబ్బందులు రానీయొద్దు..

రాజోళి, జూలై 26 : ప్రజలకు అందుబాటులో ఉంటూ డయల్ 100కు తక్షణమే స్పందించాలని ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం రాజోళి పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో సీఐ బాబు, ఎస్సై జగదీశ్ పాల్గొన్నారు.

జిల్లా జడ్జిని కలిసిన ఎస్పీ

వనపర్తి టౌన్, జూలై 26 : వనపర్తి జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రావుల గిరిధర్ శుక్రవారం జిల్లా జడ్జి ఎంఆర్ సునీతను జిల్లా కోర్టు ప్రాంగణంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

పీపీలకు శుభాకాంక్షలు..

ఇటీవల జిల్లా కోర్టులకు ప్రభుత్వం నియమించిన పీపీలను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ శుక్రవారం అభినందించారు. సీనియర్ పీపీ గోపాల్‌రెడ్డి, బాలయ్యలు శాలువా, పూలబొకేలతో అభినందించారు.

బాలల హక్కులను కాపాడుదాం

మాట్లాడుతున్న జూనియర్ సివిల్‌కోర్టు జడ్జి శ్రీలత

వనపర్తి టౌన్, జూలై 24: బాలల హక్కులను కాపాడుదామని జూనియర్ సివిల్‌కోర్టు జడ్జి శ్రీలత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాలలో జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కులు అనే అంశంపై సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బాలల కోసం రాజ్యాంగం ఎన్నో హక్కులు కల్పించిందని వాటిని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మహిళల కోసం సఖి కేంద్రం అమలవుతుందని, ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే ఆ కేంద్రాలను సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ సదస్సులో సఖి కేంద్రం న్యాయ సలహాదారుడు కృష్ణయ్య, న్యాయవాదులు నరేందర్, నిరంజన్‌బాబా, సఖి కేంద్రం నిర్వాహకులు కవిత, కళాశాల ప్రధానాచార్యులు ఇందిర ఝాన్సీబాయి, షారా, అనిత, సుప్రియ, ఎండీ బాబా తదితరులు పాల్గొన్నారు.

జోగుళాంబను దర్శించుకున్న 'పేట' కలెక్టర్

కలెక్టర్‌కు స్వాగతం పలుకుతున్న అర్చకులు, ఈవో

అలంపూర్, జూలై 25 : ఐదో శక్తిపీఠంగా విరాజిల్లుతున్న అలంపూర్‌క్షేత్రంలోని జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను శుక్రవారం నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ ఈవో పురెందర్‌కుమార్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. యాగశాలలో చండీహోమాలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

పాన్‌గల్,జూలై 26: మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని డీఆర్‌డీవో ఉమాదేవి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని సీసీలు, వీఏవోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు చెల్లించేలా మహిళా సంఘాల సభ్యులను అప్రమత్తం చేయాలన్నారు. ప్రభుత్వం ఇందిరా మహిళాశక్తి సంఘాలకు అధిక ప్రాధాన్యత కల్పించిందన్నారు. సమావేశంలో ఏపీఎం సక్రూనాయక్, చైతన్య, సీసీలు నాగరాజు, శాలమ్మ పాల్గొన్నారు.

న్యాయం చేయండి సారూ..

గద్వాల అర్బన్, జూలై 26 : తమ పొలాన్ని కబ్జా చేస్తున్నారని, ఈ విషయంలో తమకు న్యాయం చేయాలని బాధితుడు నబీసాబ్ శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశాడు. బాధితుడు నబీసాబ్ కథనం మేరకు...కేటీదొడ్డి మండలంలో పాతపాలెం గ్రామానికి చెందిన నబీసాబ్ చెందిన పొలంలోకి వారి పెద్దనాన్న కొడుకు, ఆయన భార్య అక్రమంగా ప్రవేశించి కబ్జాకు గురి చేస్తున్నారని అవేదన వ్యక్తం చేశాడు.

పింఛన్లను పెంచాలి

ఆత్మకూరు, జూలై 26 : ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు పింఛన్లను వెంటనే పెంచాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు అజ్జపాగ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన రూ. 2వేల పింఛన్‌ను రూ. 4వేలకు పెంచుతామన్న రేవంత్‌రెడ్డి ఇంతవరకు ఆ ఊసే లేకుండా బడ్జెట్ ముగించడం దారుణమన్నారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో ముగ్గురికి జైలు శిక్ష

ఖిల్లాఘణపురం, జూలై 26 : డ్రంకె డ్రైవ్ కేసులో ముగ్గురికి జైలుశిక్ష విధించినట్లు ఖిల్లాఘణపురం ఎస్సై శ్రీహరి తెలిపారు. సల్కలాపూర్ గ్రామానికి చెందిన బోయినపల్లి వెంకటేశ్, వెంకటాంపల్లికి చెందిన సాయిబాబా, వెనక్కితండాకు చెందిన హన్మంతులను రెండో అదనపు జడ్జి వై.జానకి ఎదుట ప్రవేశపెట్టగా ముగ్గురికి రెండు రోజుల చొప్పున జైలు శిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు.

రూ.71వేల నగదు చోరీ

కొత్తకోట, జూలై 26 : మండలంలోని అమడబాకులలో రవి ఇంటి వద్ద ఉన్న క్యాష్ కౌంటర్‌లోని రూ.71వేల నగదును గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు ఎస్సై మంజునాథ్‌రెడ్డి తెలిపారు. ఆయన కథనం ప్రకారం కొత్తకోట పట్టణానికి చెందిన బాలు మొబైల్స్ యజమాని తన బావ పాత క్యాష్ కౌంటర్‌ను ఈనెల 24వ తేదీన ఆటోలో వేసి అమడబాకులకు తీసుకెళ్లాడు. అందులో రూ. 77వేల నగదు ఉండగా, తాళం రాకపోవడంతో ఆ నగదు ఆ క్యాష్‌కౌంటర్ ఉండి పోయింది. ఇది గమనించని రవి క్యాష్ కౌంటర్ డబ్బాను ఇంటి ముందు ఉంచాడు. గుర్తు తెలియని వ్యక్తులు డబ్బాను పగలగొట్టి అందులో ఉన్న డబ్బును చోరీకి పాల్పడ్డారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆరు గ్యారెంటీలకు బడ్జెట్ ఎక్కడ?

వడ్డేపల్లి, జూలై 26 : ఆరు గ్యారెంటీలకు బడ్జెట్ ఎక్కడి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తిరుమలేశ్ ప్రశ్నించారు. మండలంలోని బుడమొర్సులో శుక్రవారం మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు.

సంపూర్ణ అభియాన్ వందశాతం పూర్తి చేయాలి

గద్వాల అర్బన్,జూలై 26 : సంపూర్ణ అభియాన్ లక్ష్య సాధన వంద శాతం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావు పేర్కొన్నారు. జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లోని అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ డీఎంహెచ్‌వో సిద్ధప్ప, డాక్టర్ రాజు, అధికారులు మాధవి, శ్యాం తదితరులు ఉన్నారు.

విధుల్లో చేరిన కలెక్టర్

వనపర్తి టౌన్, జూలై 26 : వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శుక్రవారం విదుల్లో చేరారు. జూలై 4వ తేదీ నుంచి సెలవుపై వెళ్లగా ఇన్‌చార్జి బాధ్యతలను అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ నిర్వహించారు.

ఎల్‌వోసీ అందజేత

ఎల్‌వోసీని అందజేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

కొత్తకోట, జూలై 26 : కొత్తకోట పట్టణానికి చెందిన శ్రీ నివాసులు అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. మెరుగైన చికిత్స కోసం ఆయన సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నాడు. అయితే ప్రభుత్వం నుంచి రూ.లక్షా పది వేల ఎల్‌వోసీ మంజూరు కాగా ఈ కాపీని శుక్రవారం ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

మాజీ సైనికుల ఆధ్వర్యంలో విజయ్ దివస్

ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ సైనికులు

వనపర్తి టౌన్, జూలై 26 : కార్గిల్ విజయ్ దివాస్‌ను పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలో మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజయ్‌దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ముందుగా పాలిటెక్నిక్ కళాశాల ఆవరణ నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సైనికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్, రామకృష్ణారెడ్డి మాట్లాడారు. అనంతరం కోవ్వొత్తులతో నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

ఎర్రవల్లి సరస్వతి పాఠశాలలో..

ఎర్రవల్లి చౌరస్తా, జూలై 26 : మండల కేంద్రంలోని సరస్వతి పాఠశాలలో కార్గిల్ విజయ్ దివస్ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గో వర్ధన్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నందిని ఉన్నారు.

ముస్లింల సంక్షేమం గాలికి..

వనపర్తి టౌన్, జూలై 26 : రాష్ట్ర బడ్జెట్‌లో ముస్లిం సంక్షేమ అభివృద్ధి కోసం మైనార్టీ సబ్‌ప్లాన్‌కు నిధులు కేటాయించకుండా ముస్లిం సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని మాజీ వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కో-ఆర్డినేటర్ జహంగీర్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

గద్వాలటౌన్, జూలై 26 : నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేలో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖ సమన్వయ అధికారి ఎస్తెరురాణి అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో శుక్రవారం జిల్లా రిసోర్స్ పర్సన్ల అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ నవంబర్, డిసెంబర్ నెలల్లో నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే నిర్వహిస్తారని, ఈసర్వేలో మంచి ఫలితాలను పొందాలని సూచించారు. సమావేశంలో డీఆర్పీలు మురళి, జయమ్మ , రాఘవేంద్ర పాల్గొన్నారు.

వంతెన పనుల్లో వేగం పెంచాలి

హైలెవల్ వంతెనపై నిరసన తెలుపుతున్న అఖిలపక్ష కమిటీ నాయకులు

అయిజ, జూలై 26 : ప్రభుత్వ అలసత్వంతోనే హైలెవల్ వంతెన పనుల్లో జాప్యం జరుగుతుందని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వేగవంతం చేయాలని అఖిలపక్ష కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని పెద్దవాగు హైలెవల్ వంతెనపై అఖిలపక్ష కమిటీ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. పనులు ప్రారంభించి ఏడాది గడిచినా పూర్తి చేయడంలో కాంట్రాక్టర్, అధికారులకు చిత్తశుద్ధి లేదన్నారు. రోడ్డు సౌకర్యం లేకపోవడంతో వాహనదారులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్నామ్నాయ రోడ్డు వేసినా బురమయంగా మారి ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. పనులు సత్వరమే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురాకపోతే ప్రభుత్వ కార్యాలయాల ముట్టడికి కార్యాచరణ రూపొందిస్తామని హెచ్చరించారు.

పేకాట రాయుళ్లపై కేసు నమోదు

ఉండవెల్లి, జూలై 26 : పేకాట అడుతున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. పుల్లూరులో కొంత మంది పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు చేసి రూ.15వేల నగదు, నాలుగు ద్విచక్ర వాహనాలు, మూడు సెల్‌ఫోన్లను సీజ్ చేశామన్నారు. శ్రీనివాసులు, మౌలాలి, సంతోష్‌ను అదుపులోకి తీసుకోగా, ప్రశాంత్, జలాల్, జయకృష్ణ, మురళి పరారీలో ఉన్నారన్నారు. ఏడుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొన్నసాగిస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

రిటైర్డ్ ఏఎస్సైని పరామర్శించిన మాజీ మంత్రి

చికిత్స పొందుతున్న రిటైర్డ్ ఏఎస్సై రాములును పరామర్శిస్తున్న మాజీ మంత్రి

ఖిల్లాఘణపురం, జూలై 26 : రిటైర్డ్ ఏఎస్సై రాములు పక్షవాతంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని కేర్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి శుక్రవారం కేర్ దవాఖానకు చేరుకొని రాములును పరామర్శించారు. దవాఖాన వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని ఆయన కోరారు.

గురుకులలో స్పాట్ అడ్మిషన్లు

వనపర్తి టౌన్, జూలై 26 : సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అరుణ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, ఎంజెడ్‌సీ, బీజేడ్‌సీ, బీకాం, ఎంఎస్‌సీఎస్ తదితర కోర్సుల్లో విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లు పొందవచ్చని, వనపర్తి సమీపంలోని నాగవరం తండా అనూస్ ఎడ్యుకేషన్ కళాశాల భవనంలో కళాశాల కొనసాగుతుందని , జూలై 31లోపు డిగ్రీ కళాశాలలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

ప్రతిఒక్కరూ బాధ్యతతో పనిచేయాలి

గద్వాలటౌన్, జూలై 26 : సంపూర్ణ అభియాన్ కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ బాధ్యతతో పనిచేసి విజయవంతం చేయాలని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో సిద్ధప్ప అన్నారు. జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో శుక్రవారం వైద్యాధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్సీడీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ముప్పై ఏండ్లు నిండిన ప్రతిఒక్కరికీ వైద్య పరీక్షలు చేయాలని సూచించారు. సెప్టెంబర్ నాటికి క్వాలిటీ స్క్రీనింగ్ పూర్తి చేయాలని చెప్పారు. లక్ష్యాన్ని పూర్తి చేసే దిశగా ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆదేశించారు. అలాగే లెప్రసీ వ్యాధిగ్రస్తుల గుర్తింపు వేగవంతం చేయాలని సూచించారు. అందుకు ఇంటింటి సర్వే తప్పక నిర్వహించాలని చెప్పారు. అనుమానిత లక్షణాలు ఉన్నవారిని గుర్తించి పరీక్షలు చేయించాలన్నారు. నిర్ధారణ జరిగితే చికిత్స అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డా